క్లుప్తంగా

ఎమ్మెల్సీని కలిసిన పోలీస్ అధికారులు


పుష్పగుచ్ఛం అందిస్తున్న పోలీసులు

జగిత్యాలరూరల్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని శనివారం జిల్లాకు చెందిన పోలీస్ అధికారులు కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై కృష్ణారెడ్డి, ఎస్సైలు సదాకర్, సుధీర్‌రావు, కుమారస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన గ్రామస్తులు


ఎమ్మెల్సీతో చెర్లకొండాపూర్ గ్రామస్తులు

రాయికల్: మండలంలోని చెర్ల కొండాపూర్‌లో మినరల్‌వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు బోరుబావి, మోటార్‌ను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మంజూరు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు జగిత్యాలకు వెళ్లి జీవన్‌రెడ్డిని కలవగా బోరుబావి,మోటారు మంజూరైందన్నారు. కార్యక్రమంలో పల్లికొండ రమేశ్, ఆకుల రాజేందర్, నానం రాజేందర్, లక్ష్మీనారాయణ,మహేశ్, శివ, గంగారెడ్డి, రాజారెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పాలకవర్గ సభ్యుల నిరసన


నిరసన తెలుపుతున్న చైర్మన్, డైరెక్టర్లు

మల్లాపూర్: మండలంలోని సిరిపూర్ సహకార సంఘం ఎదుట సొసైటీ చైర్మన్ బద్దం అంజిరెడ్డి, పాలకవర్గ సభ్యులు చేపట్టిన నిరాహార నిరసన దీక్ష ఆదివారం 9వ రోజుకి చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ డిమాండ్లపై అధికారులు స్పందించే వరకు నిరసన కొనసాగిస్తామని తెల్పిచెప్పారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

సబ్ పోస్ట్‌మాస్టర్ రాజేశ్ సేవలు గొప్పవి


మాట్లాడుతున్న పోస్టుమాస్టర్ రాజేశం

మల్లాపూర్: సబ్ పోస్టుమాస్టర్‌గా రాజేశ్ సేవలు మరువలేనివని కరీంనగర్ మేల్ ఓవర్సీర్ శేఖర్ అన్నారు. ఆదివారం మండలంలోని ముత్యంపేటలో సబ్ పోస్టాఫీసులతో ఏర్పాటు చేసిన బదిలీ సన్మానంలో ఆయన పాల్గొని ఎస్‌పీవో రాజేశ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ పోస్టుమాస్టర్‌గా రాజేష్ విధులు నిర్వర్తిస్తూ అంకితభావంతో ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. అనంతరం మండల బ్రాంచ్ పోస్టుమాస్టర్లు రాజేశ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల బ్రాంచ్ పోస్టుమాస్టర్లు రాజేశం, రామకృష్ణ, వెంకటరమణ, గౌతమ్, సురేష్, భూమేష్, భూమయ్య, రమణ, చంద్రమౌళి, స్వాతి, వెంకటేశ్ పాల్గొన్నారు.

గుండెపోటుతో సామాజిక సేవకుడు మృతి

మల్యాల: మండలం నూకపల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు అంగలి రాజం శనివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. నూకపల్లి శ్రీ సరస్వతీ ఆలయ నిర్మాణంలో రాజం కీలకపాత్ర పోషించారు. సమాజహితం కోసం పరితపించే రాజం గుండెపోటుతో మృతిచెందడంపై మాజీ ఎమ్మెల్సీ, శ్రీ సరస్వతీ ఆలయ కమిటీ వ్యవస్థాపక చైర్మన్ బండారి కమలాకర్ సంతాపం తెలిపారు.

బోర్నపల్లిలో మాజీ సర్పంచ్..

రాయికల్: మండలంలోని బోర్నపల్లిలో మాజీ సర్పంచ్ చెన్నమనేని ఆనందరావు(80) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. 1970 నుంచి19 85 వరకు బోర్నపల్లి గ్రామ సర్పంచ్ గా ప్రజలకు సేవ చేశారు. ఆనందరావు మృతి పట్ల గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు. మృతునికి భార్య,ముగ్గురు కూతుళ్లు కలరు.


కొండగట్టులో శమీ పూజలు


ధర్మపురిలో జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న అర్చకులు


ఇబ్రహీంపట్నంలో జమ్మి కొమ్మ తీసుకొస్తున్న గ్రామస్తులు


మల్లాపూర్: సోమేశ్వర కొండ వద్ద శమీ పూజలో గ్రామస్తులు


కథలాపూర్: దూలూర్ గ్రామంలో జమ్మిచెట్టు వద్ద పూజలు


మెట్‌పల్లిరూరల్: వెల్లులలో రావణ దహనం


మెట్‌పల్లిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

ఘనంగా విజయదశమి

జగిత్యాల రూరల్/జగిత్యాలటౌన్/జగిత్యాలజోన్/రాయికల్/మెట్‌పల్లి/మెట్‌పల్లి రూరల్/పెగడపల్లి/కథలాపూర్/మల్యాల/కొండగట్టు/ఇబ్రహీంపట్నం: జిల్లా వ్యాప్తంగా శనివారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ఆలయాల వద్ద ప్రధాన కూడళ్ల వద్ద శమీ పూజ నిర్వహించి దసరా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువతీ, యువకులు దసరా వేడుకల్లో పాల్గొని కోలాటాలు, నృత్యాలతో ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం జమ్మి ఆకు ఒకరికొకరు అందించుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుతూ ఆలింగనం చేసుకున్నారు. ప్రత్యేక పూజలు, వాహన పూజలతో ఆలయాలు కిటకిటలాడాయి.


పొరండ్ల భీమేశ్వరస్వామి ఆలయం వద్ద దసరా వేడుకలు

భక్తిశ్రద్ధలతో అమ్మవారి శోభాయాత్ర


రేచపల్లిలో అమ్మవారి శోభాయాత్ర


మల్లాపూర్‌లో కళాకారుల ప్రదర్శనలు


భీంరాజ్‌పల్లిలో అమ్మవారి శోభాయాత్ర


లక్ష్మీపూర్‌లో నృసింహస్వామిని ఊరేగింపు చేస్తున్న గ్రామస్తులు


ఆలూరులో దుర్గాదేవికి వీడ్కోలు పలుకున్న భక్తులు

జగిత్యాలటౌన్/జగిత్యాలరూరల్/రాయికల్/ ధర్మపురి/గొల్లపల్లి/ఇబ్రహీంపట్నం: దేవీ శరన్నరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి శోభాయాత్ర కనుల పండువగా సాగింది. కళాకారుల ప్రత్యేక వేషధారణలు ఆకట్టుకున్నాయి. దసరా నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ప్రతిష్ఠించిన దుర్గమాత విగ్రహాలను జగిత్యాల పట్టణంతో పాటు జగిత్యాల రూరల్, జగిత్యాల అర్బన్ మండలాల్లోని పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటలు, వాగుల్లో దుర్గమాత విగ్రహాలను నిమజ్జనం చేశారు.

రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని 32 గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గాదేవిని శనివారం గ్రామాల్లోని పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించి చెరువుల్లో నిమజ్జనం చేశారు.

ధర్మపురి పట్టణం, గ్రామాల్లో దుర్గాదేవి నిమజ్జన వేడుకలను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. నవదుర్గ యూత్ వారి ఆధ్వర్యంలో స్థానిక న్యూ టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవికి నవరాత్రోత్సవాల ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం పట్టణ పురవీదుల గుండా డీజే సౌండులతో గొప్ప ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరిలో నిమజ్జనం చేసారు.

అమ్మవారి వస్త్రాలు,మహాకలశం వేలం

గొల్లపల్లి మండలంలోని భీంరాజ్‌పల్లి లో మొట్టమొదటి సారిగా శ్రీ దుర్గాభవాని నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా నవ రాత్రులు పూజలు అందుకున్న అమ్మవారి వస్త్రాలు,మహాకలశం వేలం వేశారు. కలశంను బొమ్మెన కుమార్,మాధవి దంపతులు 26,116 కు కైవసం చేసుకున్నారు. చీరెలను పలువురు దక్కించుకున్నారు.చివరి రోజు అమ్మవారి నిమజ్జన వేడుకలు వైభవంగా జరిగాయి. అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ చేతుల మీదుగా మహిషామర్దిని జరిగింది.

ఘనంగా మహిషాసుర మర్దిని

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండలంతో పాటు వివిధ గ్రామాల్లో శనివారం ఘనంగా మహిషాసుర మర్ధన నిర్వహించారు. 9 రోజుల పాటు దుర్గాదేవి విగ్రహాలను మండపాల వద్ద ఎర్పాటు చేసి భక్తి శ్రద్దలతో పూజలను నిర్వహించారు. నెల్లూరు జిల్లా కామవరపు కోట కాంతర నృత్య కళాకారులు వివిధ దేవతమూర్తుల వేషధారణతో నృత్యాలు చేయడంతో అందరిని అకట్టుకుంది.

సారంగాపూర్: దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు ముగింపు, దసరా పండగ సందర్భంగా సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో దుర్గాదేవి నిమజ్జనం ఘనంగా జరిగాయి. అమ్మవారికి మంగళవాయిద్యాల నడుమ భక్తులు ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని కుంటలు, చెరువుల్లో నిమజ్జనం చేశారు.


జగిత్యాలటౌన్: అమ్మవారి శోభాయాత్ర


పెగడపల్లి: శోభాయాత్రలో మహిళ కోలాటం


జగిత్యాలరూరల్: అమ్మవారి నిమజ్జనం

వైభవంగా సాయి పుణ్యతిథి వేడుకలు


కోరుట్ల సాయి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు


జగిత్యాలలో బల్దియా చైర్‌పర్సన్ జ్యోతి పూజలు

కోరుట్ల/కోరుట్ల రూరల్: పట్టణ శివారులోని సాయిరామా నదీ తీరంలో ఉన్న సాయిబాబా ఆలయంలో, యెఖీన్‌పూర్ గ్రామంలోని సాయిబాబా ఆలయంలో సాయిబాబా పుణ్య తిథి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. సాయినాథునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు

జగిత్యాలటౌన్: సాయి పుణ్యతిథి వేడుకలు జిల్లా కేంద్రంలోని బైపాస్‌రోడ్డు సాయిబాబా ఆలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి దంపతులు పాల్గొని సాయిబాబా విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగుల కిషన్‌గౌడ్, మానాల కిషన్. గొల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు అల్లె గంగాసాగర్, ప్రేమలత పాల్గొన్నారు.

మెట్‌పల్లి: మెట్‌పల్లి పట్టణంలోని సాయిబాబా ఆలయంలో 106 పుణ్యతిథి వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత,నాయకులు,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వెండి కిరీటం బహూకరణ

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం ఆత్మకూర్‌లోని సాయిబాబా ఆలయానికి కాంగ్రెస్ నాయకుడు కూన గోవర్ధన్ వెండి కిరీటాన్ని బహూకరించారు.ఈ సందర్భంగా గోవర్ధన్ కుటుంబసభ్యులను గ్రామస్తులు సన్మానించారు.

క్రైం కార్నర్..



రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలంలో పలు చోట్ల రోడ్డు ప్రమాదాల్లో పలువురు గాయపడ్డారు.ఆదివారం వేంపేట శివారులోని ఓ ఫంక్షన్ హాల్ సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో ఓ వ్యక్తి కిందపడగా తీవ్రగాయాలయ్యాయి. గమనించిన పలువురు చికిత్స నిమిత్తం మెట్‌పల్లిలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.దీంతో పాటు మారుతినగర్ సమీపంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు కిందపడగా గాయాలపాలయ్యారు.

దుంపేట శివారులో భూవివాదం

కథలాపూర్: మండలంలోని దుంపేట గ్రామ శివారులో ఎస్సారెస్పీ వరదకాలువ భూమి విషయంలో ఆదివారం ఇరువర్గాల మధ్య వివాదం నెలకొంది. ఇరువర్గాలు అక్కడకు చేరుకోవడంతో అల్లర్లు జరిగే అవకాశం ఉందని భావించి కోరుట్ల సీఐ సురేశ్‌బాబు, కథలాపూర్ ఎస్సై నవీన్‌కుమార్, కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఇరువర్గాలతో సీఐ, ఎస్సై మాట్లాడి అక్కడి నుంచి పంపించారు.

ద్విచక్రవాహనం, వ్యాన్ ఢీ ఇద్దరికి తీవ్ర గాయాలు

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ మండలం మోరపల్లిలో ఆదివారం సాయంత్రం ద్విచక్రవాహనం ఐషర్ వ్యాన్ ఢీకొనగా, ఇద్దరికి తీవ్రగాయలయ్యాయి. మోరపల్లి గ్రామానికి చెందిన పోతుగంటి శశికుమార్, శేఖర్ ద్విచక్రవాహనంపై వెళ్లుతుండగా, రాయికల్ నుంచి ఎదురుగా వస్తున్న ఐచర్ వ్యాన్ ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతో ఇద్దరికి కాలు, చేతులు విరిగిపోయాయి. దీంతో వెంటనే స్థానికులు జగిత్యాలలోని క్షతగాత్రులను ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. పోతుగంటి సాయబ్ జగిత్యాల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

యువకులపై కేసు

రాయికల్: మండలంలోని రామాజీపేటలో ఓ యువకుడిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన ఘటనలో 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధీర్‌రావు ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రామాజీపేటలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో భాగంగా వేములవాడ నరేశ్ అనే యువకుడు జమ్మిచెట్టు వద్ద కాపాలాగా ఉన్నాడు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన వెల్పుల నవీన్, బద్దెనపల్లి సంజు, పాలేపు గణేశ్, జంగం ఉదయ్, బెక్కెం సుమంత్, పడిగెల సన్నీ, వివేక్, వర్షిత్ అనే యువకులు జమ్మిచెట్టు వద్ద కాపాల ఉన్న నరేష్‌తో గొడవకి దిగి దాడి చేసి తీవ్రంగా కొట్టి గాయపర్చారు. బాధితుడు నరేశ్ ఫిర్యాదు మేరకు 8 మందిపై కేసు నమోదు చేసిన విచారణ జరుపుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

రేచపల్లిలో ఇరువర్గాలపై..

సారంగాపూర్: మండలంలోని రేచపల్లిలో దసరా పండగ సందర్భంగా జరిగిన గొడవలో పోలీసులు ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దత్తాద్రి తెలిపారు. దసరా సందర్భంగా బుర్ర రాజేశం, దీటి కొమురయ్య వర్గాల మధ్య గొడవ జరగడంతో ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై వెల్లడించారు.

ఘనంగా ధ్వజారోహణ


ద్వజారోహణలో వీహెచ్‌పీ నాయకులు

జగిత్యాలటౌన్: విజయదశమి సందర్భంగా జగిత్యాల టవర్ సర్కిల్‌లోని ధర్మస్థలి వద్ద శనివారం విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు జిట్టవేణి అరుణ్ ధ్వజారోహణ చేశారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ గౌరవాధ్యక్షులు డా వెంకటరాజిరెడ్డి మాట్లాడుతూ విజయదశమి జమ్మి చెట్టు, పాలపిట్ట ప్రాముఖ్యతను వివరించారు. దసరా విశిష్టతకు చక్కగా వివరించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతేష్, కోశాదికారి మామిడాల రాములు, నగర ప్రముఖ్ శ్రీధర్ భూమేష్, చిట్ల గంగాధర్, తౌటు రాంచంద్రం, ఆర్‌ఎస్‌ఎస్, భారత్‌సురక్షాసమితి, హిందూ వాహినీ, సామాజిక సమరత సభ్యులు హిందూబంధువులు పాల్గొన్నారు.

పాత పగలతో కారు ధ్వంసం

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ మండలం పొరండ్లలో శనివారం రాత్రి పాత పగలతో మర్రిపెల్లి సాయి అనే వ్యక్తికి చెందిన కారు రోడ్డు పక్కన పార్కింగ్ చేసి ఉండగా, అదే గ్రామానికి చెందిన అరే తిరుపతి, మధు, మనోజ్, రంజిత్‌లతో పాటు మరికొంతమంది కలిసి కారు అద్దాలను పగులగొట్టడంతో పాటు తనపై దాడికి పాల్పడ్డాడని భాదితుడు పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై సదాకర్ తెలిపారు.

ముగ్గురిపై దాడి


బాధితుడి నుంచి వివరాలు సేకరిస్తున్న ఎస్సై

మల్యాల: దసరా ఉత్సవాల్లో ఏడుగురు వ్యక్తులు ఇద్దరిపై దాడి చేసి, ఒకరిని కత్తితో గాయపర్చిన సంఘటన మల్యాల మండలంలోని ఒబులాపూర్‌లో చోటుచేసుకుంది.ఎస్సై నరేశ్‌కుమార్ కథనం ప్రకారం.. ఒబులాపూర్ గ్రామానికి చెందిన మేరుగు మనోహర్‌పై అదే గ్రామానికి చెందిన ఏడుగురు వ్యక్తులు కత్తితో దాడి చేశారు. మనోహర్ శరీరంపై మూడుచోట్ల తీవ్ర గాయాలయ్యాయి. మండల మహేశ్, మండల దినేశ్‌పై కూడా దాడి చేశారు. ఈ మేరకు బాధితుడు మెరుగు మనోహర్ ఫిర్యాదు మేరకు దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రాయికల్: మండలంలోని అల్లీపూర్ జెడ్పీ హైస్కూల్‌లో 2003–04 విద్యాసంవత్సరం పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థుల సమావేశం ఆదివారం ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పట్లో తమకు పాఠాలు చెప్పిన గురువులను సన్మానించారు.